వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# సిఎం సభ విజయవంతం

కడప, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

సంబేపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభ విజయవంతమైంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి సిఎం హాజరయ్యారు. పలువురు లబ్దిదారుల ఇల్లకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో కలిసి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌ఫ్రం హోంతో చేస్తున్న పలువురు ఐటి ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించారు. వారి అనుభవాలను సభకు వివరించారు. ప్రతి ఒక్కరూ వీరిని స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు. సభకు స్వచ్ఛందంగా జనాలు హాజరు కావడం, అనుకున్నదాని కంటే ఎక్కువగా సభ విజయవంతం కావడం తెలుగుదేశం శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్, జెసి ఆదర్శరాజేంద్రన్‌తో కలిసి పకడ్బందీగా ఏర్పాట్లు చేసి సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సభ జరగడంతో పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. రాయచోటిలో తెలుగుదేశం గెలవడంతో కేంద్రం పెద్దల దగ్గర పరపతి పెరిగిందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని చంద్రబాబునాయుడు అభినందించడం హర్షనీయం.



# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

- రాయచోటిలో గెలవడంతో ఢిల్లీ పెద్దల వద్ద పెరిగిన పరపతి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ
- అనంతరం ప్రజావేదికలో ప్రసంగం









రాయచోటి, సంబేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మార్చి రాష్ట్రంలో .ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హోమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హోమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాస్త్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగానే రాష్ర్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు. ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హోమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్తాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా వాట్సాప్ ద్వారా. పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు. మన ప్రభుత్వం వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్థిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాద్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను సృష్టించామన్నారు. రాష్టంలో ప్రతి గ్రామం ఆధాయ వనరుగా మారాలని, అపుడే రాస్త్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందన్నారు. రాష్టనికి భారీ స్తాయిలో పెట్టుబడులు పెట్టేందుకు 20 లక్షల మందికి వుద్యోగాల కల్పనలో భాగంగా కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడలు.. ఉద్యోగాల ఖిల్లాగా వెలుగొందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆర్టిఫికియల్ ఇంటెలిజెన్స్ లో ప్రావీణ్యంలో వువత సాధించాలని.. అందుకోసం టాటా ఇన్నోవేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్థిక అసమానతలు తోయగించాలని అందుకు 15 శాతం గ్రోత్ రేట్ పెరగలన్నారు. 2047 నాటికి భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువస్తామని తెలుపుతూ అందుకు అవసరమైన మేర రాష్ట తలసరి ఆధాయం 58 లక్షలు పెంచాలన్నారు. అందుకు మన సమిస్టీ కృషి అవసరం అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్, కోస్తాలో ఆయిల్ ఫామ్ పంటలు ఆర్థిక లాభాలకు బాటలు వేసేలా చర్యలు చేపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ భాష, ఆరవ శ్రీధర్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్ నైదియాదేవి, అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాయచోటిలో గెలవడంతో ఢిల్లీ పెద్దల వద్ద పెరిగిన పరపతి

రాయచోటిలో గెలవడంతో ఢిల్లీ పెద్దల వద్ద పరపతి పెరిగింది. గత ఎన్నికల్లో రాయచోటిలో తెలుగుదేశం పార్టీ గెలవడంతో ఢిల్లీ పెద్దల దగ్గర తమ ప్రతిష్ట మరింత పెరిగిందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో రాంప్రసాద్‌రెడ్డి గెలిచి తమ పార్టీ పటిష్టతను మరింత పెంచారని కొనియాడారు.

## రాయచోటి నియోజకవర్గాన్ని
# ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త బ్యూరో



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాయిచోటి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రివర్యులు మరియు జిల్లా మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం సంబేపల్లి లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా వేదికలో మంత్రివర్యులు మాట్లాడుతూ... మొదటిసారిగా శాసనసభ్యులైన తనను మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ ఎనిమిది నెలల కాలంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గం లో కేవలం ఏడు నెలల్లో రూ.100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రూ.40 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, రూ. 6 కోట్లతో గుంతలు పడిన రోడ్లను గుద్దల రహితంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గ నీటితో అవస్థలు పడుతూ ఉంటే ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.15 కోట్లు వెచ్చించి 300 బోర్లు మోటార్లు బిగించిన ఘనత కూడా ముఖ్యమంత్రి కి ప్రభుత్వానికి దక్కుతుందని గర్వంగా తెలియజేస్తున్నామన్నారు. మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే వెనుకబడిన రాయచోటి నియోజకవర్గం లో ఈ ఏడాది వర్షాభావం ఏర్పడి కరువు వచ్చిందని చెప్పారు. రాబోయే కాలంలో ఇక్కడ పండ్లతోటలు పెంచే వారి సౌకర్యం కొరకు ఇక్కడ ఒక కోల్డ్ స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించారు. నీటి ప్రాజెక్టులకు సంబంధించి హెచ్ఎన్ఎస్ఎస్ క్రింద శ్రీనివాస్ రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేసుకుంటే సుమారు 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉందని వివరించారు. జల్జీవన్ మిషన్ కింద నియోజకవర్గంలోని 6 మండలాలలో ఉన్న సుమారు 750 గ్రామాలకు వెలుగల్లు నీరు అందించేందుకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి గారి అండదండలతో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మంత్రివర్యులు పేర్కొన్నారు.

## కల్తీ మద్యం తయారీ కేంద్రాలపై దాడులు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాజంపేట మండలంలో కల్తీ మద్యం తయారీ కేంద్రాలపై రాజంపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం దాడులు జరిగాయి. ఈ దాడుల్లో రాజంపేట కేంద్రంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తున్నది. రాజంపేట మండలం బోయనపల్లి లో కల్తీ మద్యం తయారీకి సంబంధించి అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో భారీగా ప్రాణాంతకమైన కల్తీ స్పిరిట్ పట్టుబడినట్లు తెలుస్తోంది. పట్టుబడ్డ కల్తీ మద్యం ముఠాను ఎక్సైజ్ సిబ్బంది విచారిస్తున్నట్లు సమాచారం. ఈ దాడులకు సంబంధించి, కల్తీ మద్యం పట్టుబడిన అంశానికి, కల్తీ మద్యం తయారీ ముఠా ను అదుపులోకి తీసుకున్నట్టు అందుతున్న సమాచారానికి సంబంధించి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అలాగే అన్నమయ్య జిల్లా లోని పలు చోట్ల కూడా ఎక్సైజ్ ప్రొజిబిషన్ సిబ్బంది కల్తీ మద్యం తయారీకి సంబంధించి దాడులు నిర్వహిస్తూ వస్తున్నట్లు సమాచారం.

# జగన్మోహన్ రాజుకు సీఎం ఆప్యాయ పలకరింపు





రాజంపేట అర్బన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజును ఆప్యాయంగా పలకరించారు. సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ సిఎంకు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి,రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి జగన్మోహన్ రాజు స్వాగతం సీఎంకు పుష్పవతి ఈ సందర్భంగా సీఎం బాగున్నవా రాజు అంటూ జగన్మోహన్ రాజును ఆప్యాయంగా పలకరించి భుజం మీద చేయి వేసి బాగా పనిచేయాలని సూచించారు. అనంతరం బస్సులో వెళ్తూ జగన్మోహన్ రాజుతో సీఎం నియోజవర్గంలో పరిస్థితులపై మాట్లాడారు.సీఎంకు స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జయచంద్ర రెడ్డి, తదితరులు ఉన్నారు.అనంతరం సిఎంతో కలిసి సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు.ఇంచార్జ్ మంత్రితో జగన్ రాజు భేటీసీఎం పర్యటన సందర్భంగా రాయచోటికి వచ్చిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోడ్లు భవనాల శాఖ మాత్యులుబిసి జనార్దన్ రెడ్డి తో పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు భేటీ అయ్యారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి నివాసంలో ఇంచార్జ్ మంత్రి తో మాట్లాడారు. నియోజకవర్గంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## గుమ్మడిపండ్లు అలంకరణలో ఆంజనేయస్వామి

మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వరాల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం అర్చకులు వేంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజినేయస్వామి గుమ్మడిపండ్లు అలంకరణ చేశారు. భక్తులు విశేష అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీవారినగర్‌లో ఉన్న శ్రీఅభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో కూడా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపుపై సర్వత్రా హర్షాతిరేకాలు..!

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)
కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకు ఆదాయానికి ఆదాయపు పన్ను మినహాయించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ కేటాయింపులతో పాటు ఆదాయపు పన్నుకు సంబంధించి తీసుకున్న పలు నిర్ణయాలపైనే ముఖ్యంగా అన్ని వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తానికి ఆదాయపు పన్నుపై కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పిందని అధికశాతం ప్రజలు పేర్కొంటున్నారు. ఏ శ్రేణి వారికైనా రూ.4 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు బడ్జెట్‌లో ఇవ్వడం విశేషం. ఆదాయపు పన్ను కట్టే వారికి కూడా రూ.4లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు వర్తిస్తుంది. అయితే వీరికి రూ.4 లక్షల నుండి రూ.8 లక్షల వరకు 5శాతం, రూ.8 లక్షల నుండి రూ.12 లక్షల వరకు 10 శాతం, రూ.12 లక్షల నుండి రూ.16 లక్షల వరకు 15 శాతం, రూ.16 లక్షల నుండి రూ.20 లక్షల వరకు 20 శాతం, రూ.20 లక్షల నుండి రూ.24 లక్షల వరకు 25 శాతం ఆపైన ఆదాయమున్న వారు 30 శాతం పన్ను కట్టేలా కేంద్రబడ్జెట్‌లో రూపకల్పన చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి ముఖ్యమైనవి తీసుకుంటే 2024 డిసెంబర్ 24 వరకు స్పెషల్ ప్యాకేజీ క్రింద రూ.3685.31 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అలాగే పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయింపులతో పాటు బ్యాలెన్స్ గ్రాంట్ క్రింద రూ.12157 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపులు బడ్జెట్‌లో జరిగాయి. మొత్తానికి కేంద్ర బడ్జెట్‌పై బిజెపితో పాటు కూటమి నేతలు స్వాగతిస్తుండగా వివిధ వర్గాల ప్రజలు తమకు తోచిన రీతిన భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుసున్నారు.

**- ప్రగతిశీల బడ్జెట్ .. ఆడిటర్ ఎస్.ఎస్.పంత్**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రగతిశీల బడ్జెట్‌గా రాజంపేట పట్టణానికి చెందిన ఆడిటర్ ఎస్ఎస్ పంత్ అన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలకు కేంద్రం బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం అవుతుందన్నారు. తద్వారా బ్యాంకుల్లో డిపాజిట్లు పెరుగుతాయని, అన్ని రంగాలకు ఊట మొస్తుందన్నారు. అందువల్ల బ్యాంకులు పరిశ్రమల కు రుణాలు ఇచ్చేందుకు అవకాశం కలిగి తద్వారా ఉత్పత్తి పెరిగి దేశం స్వయం సమృద్ధి చెందుతుం దన్నారు.

**- జనం మెచ్చిన మోడీ వికసిత భారత్ బడ్జెట్..**
**- పోతుగుంట రమేష్‌నాయుడు**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనం మెచ్చిన మోడీ వికసిత భారత్ బడ్జెట్‌గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో పాటు మధ్య తరగతి ఉద్యోగస్తులకు, రైతులకు, మహిళలకు, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకున్న వారికి రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్నును మినహాయించడం వల్ల ఎంతో ప్రయోజకారి కానుందన్నారు. అలాగే షెడ్యూల్ కులాల మహిళలకు రూ.2 కోట్ల వరకు రుణాలు, అద్దెలపై వార్షిక టిడిఎస్ పరిధి రూ.6 లక్షలు చేయడం, బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిధి 100 శాతానికి పెంచడాన్ని ఆయన స్వాగతించారు.



**- కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ కనబడింది.. - కొండూరు శరత్‌కుమార్‌రాజు**

ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ కనబడిందని రాజంపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది, శాన్వీ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కొండూరు శరత్‌కుమార్ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు 36 రకాల కీలక ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆదాయపు పన్నుకు సంబంధించి రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు వల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు పెరగనున్నా

## 5న జరిగే పోరుబాటును
# విజయవంతం చేయండి
### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్




మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
వైఎస్ఆర్ సిపి ఫీజు పోరు రీయంబర్స్‌మెంటుకు సంబంధించి ఈనెల 5న రాయచోటి కలెక్టరేట్‌లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం ఫీజు పోరు పోస్టర్లను ఆయన వైకాపా కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు పూర్తి అవుతున్నా ఇంతవరకు ఫీజు రీయంబర్స్‌మెంటు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలసి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తరలి వచ్చి ఫీజుపోరు బాటను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేబివెల్‌కం చంద్రశేఖర్, ఈశ్వర్‌నాయక్, ఎస్.ఎ.కరీముల్లా, నాయకులు రమణ, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సదస్సులో డిపిటి స్టార్ట్ స్కీమ్

కడప, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త
ప్రభుత్వ పురుషుల కళాశాలలో మొదటి సంవత్సరం జంతు శాస్త్రం అభ్యసిస్తున్న విద్యార్థులు జాతీయస్థాయి సదస్సులో డిపిటి స్టార్ట్ స్కీమ్‌లో భాగంగా పత్ర సమర్పణ చేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జంతుశాస్త్రం మరియు ఆక్వా కల్చర్ వారు సంయుక్తంగా ఈ నెల 29 మరియు 30 న నిర్వహించినటువంటి జాతీయస్థాయి సదస్సులో జంతు శాస్త్ర విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో బి సాయి మరియు ఎస్ హాసన్ యాంటీ డయాబెటిక్ పొటెన్షియల్ ఆఫ్ జింజర్ అఫీషియల్ ఏ సస్టైనబుల్ అప్రోచెస్ టు డయాబెటిస్ మిటిగేషన్ అనే అంశంలో ద్వితీయ బహుమతిని పొందారు. అలాగే ఓరల్ ప్రజెంటేషన్ విభాగంలో కె సాయి లీల మని నిహంత్ మరియు అంజి నాయక్ మానవ ఆధునీకరణ యుగంలో సమగ్ర అభివృద్ధిని సాధించడంలో జీవవైవిద్యం యొక్క ప్రాముఖ్యత అనే అంశంలో తృతీయ బహుమతిని సాధించారు. జాతీయస్థాయిలో విద్యార్థులు రాణించటం పట్ల ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రారంభ దశ నుంచి పరిశోధన పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు మరియు పత్ర సమర్పణకు గైడ్ గా వ్యవహరించిన డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులు బావి శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ డివి నాగేంద్ర కుమార్, మహేష్ డాక్టర్ అపర్ణ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.




# విజయబాబుకు ఉత్తమ సేవా పురస్కారం



కమలాపురం ఫిబ్రవరి 01 ప్రభాతవార్త
అబి చారిటబుల్ ట్రస్ట్ కు కడప నగరంలో బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమం పదవ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార చింతకొమ్మదిన్నెలోని బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమంలో ఉత్తమ సేవ పురస్కారం ఇవ్వటం జరుపబడింది. ఈ కార్యక్రమములో అబి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.విజయబాబు తన ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను మండల మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు గుర్తించి బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమం నిర్వాహకుడు బల సుబ్బయ్య,జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి శ్రీమతి సాయి గ్రేస్ ,కడప జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చిత్తా రవిప్రకాష్ రెడ్డి ,ఏటూరు రామ చంద్రారెడ్డి వారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరి దేవి మఠంలో వేలం పాటలు

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 01 ప్రభాతవార్త
బ్రహ్మంగారిమఠంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఈనెల 10 న మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఈశ్వరి దేవిమఠం కార్య నిర్వహణ అధికారి బివి .జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలు శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వాములవారి సమక్షంలో జరుగును. మఠం నందు భక్తులు సమర్పించుకున్న కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొని హక్కునకు 50,000 డిపాజిట్ చెల్లించవలెను మరుగుదొడ్ల నిర్వహణ రుసుము వసూలు చేసుకునే హక్కునాకు 30000 డిపాజిట్ చేయవలెను మఠం నందు భక్తుల సమర్పించు తలనీనాలు వసూలు చేసుకునే హక్కు నాకు 25000 డిపాజిట్ చెల్లించవలెను, పాదరక్షకులు భద్రపరచుకొను హక్కునుకు 10000 డిపాజిట్ చేయాలి,అలాగే అమ్మవారి చీరలు 2000 డిపాజిట్ పాట ముగిసిన వెంటనే డిపాజిట్ తో కలిపి పాట లో మూడు వంతు పైకము వెంటనే చెల్లించవలెను . అట్లు చెల్లించని పక్షమున వారు కట్టిన డిపాజిట్ పైకము అపరాధము కింద జమ చేసి పాట రద్దుచేసి తిరిగి వేలం వేయబడును,మిగిలిన వేలంపాట షరతులు మఠం కార్యాలయం నందు సంప్రదించగలరు పాడుకున్న పాటదారుడు 142025 నుండి 3132026 వరకు హక్కునకు స్వాధీనపరచుకొనవలెను. డిపాజిట్ నగదురూపంలో చెల్లించవలెను,వివరాలు కొరకు 9849617179 ఈ నెంబర్ ను సంప్రదించగలరు.

# విద్యుత్ శాఖ రూరల్ ఏఈగా రమేష్ రెడ్డి



పులివెందుల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :
పులివెందుల మండల రూరల్ విద్యుత్ శాఖ ఏఈ గా కె.రమేష్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ముందు పని చేసిన ఏఈ మురళీ అనంతపురం జిల్లా కు బదిలీపై వెళ్లారు. పులివెందుల టౌన్ ఏఈ గా పనిచేస్తున్న రమేష్ రెడ్డి ని మండల రూరల్ ఏఈ గా బదిలీ చేస్తూ జిల్లా ఎస్ఈ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం రమేష్ రెడ్డి రూరల్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నాకు ఇచ్చిన బాధ్యతను చిత్త శుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. బాధ్యతలు తీసుకున్న రమేష్ రెడ్డిని విద్యుత్ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ గురు మోహన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంట్రాక్టరు నాయుడు, కులశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ

సిద్దవటం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:
సిద్దవటంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ జిల్లా విద్యాశాఖాధికారి డా.షంషుద్దీన్ ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు రికార్డులు ఉపాధ్యాయుల హాజరు, మెనూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ స్కూల్‌లో మార్చి నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ సమయపాలన దిశగా రావాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని విద్యార్థినీ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం లేకుండా చూడాలని వంట గది ప్రాంతంలో అపరిశుభ్రత లేకుండా చూడాలని మెనూ చార్టు ప్రకారం క్రమం తప్పకుండా భోజనం అందించాలని విద్యార్థులు చదువులు పట్ల క్రీడల పట్ల అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు తనిఖీలు చేపడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీరాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కలికిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:
కలికిరి మండలంలో శనివారం ఎంపీడీవో భానుమూర్తిరావు అదే విధంగా ఈవోఆర్డీ కె.మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షణలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం అయ్యింది. కలికిరి మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో 6948 పింఛన్ల లబ్ధిదారులుండగా వారిలో శనివారం 6742 మంది పింఛనుదారులకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ, సిబ్బంది ఉదయం 6 గంటలకే గ్రామాలకు చేరుకొని పింఛన్లు పంపిణీ చేశారు. దీంతో మండలంలో 97% పంపిణీ జరిగింది. మిగతా వారికి ఆదివారం సచివాలయ సిబ్బంది పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులు, పేదల కోసం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# కంకర పరిచారు.. తారు రోడ్డు మరిచారు

సిద్దవటం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి గుంతలు లేని రోడ్లుగా అభివృద్ధి చేపట్టడానికి ఎన్డీఏ ప్రభుత్వం అమలు పరిచింది. మండలంలోని కడప, పోరుమామిళ్ల ఆర్అండ్‌బీ రోడ్డు పరిధి ఎస్.రాజంపేట గ్రామం ఎస్సీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చడానికి గత ఏడాది డిసెంబరు చివరి మాసంలో కంకరు పరిచి నెల కావస్తున్నా తారు రోడ్డు పనులు చేయక పల్లె ప్రాంతాల ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో పల్లె ప్రాంతాల ప్రజలు తమ గ్రామాలకు కాలి నడకన వెళ్లే ప్రజలకు అవస్తలు తప్పలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని వాహనదారులు, గ్రామీణ పల్లె ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల విషయమై ఆర్అండ్‌బీ ఏఈ గంగిరెడ్డిని వివరణ కోరగా కడప పోరుమామిళ్ల రహదారి రూ.2లక్షల నిధులతో కడప సమీపాన ఉన్న హిందువుల స్మశాన వాటిక నుంచి అట్లూరు వరకు రహదారి పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించామని ఎస్.రాజంపేట గ్రామం వద్ద ఉన్న రోడ్డు కంకరు పరిచామని తారు రోడ్డు పనులు త్వరలో చేపడతామన్నారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం



గాలివీడు, ఫిబ్రవరి 1(ప్రభాతవార్త):
బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే వైసీపీ లక్ష్యమని పూలికుంట ఎంపీటీసీ గడ్డంచంద్రప్రకాశ్‌రెడ్డఇ, నూలివీడు ఎంపీటీసీ అమానుల్లాతో పాఉటపలువురు వైసీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం గాలివీడులో వారు మాట్లఆడుతూ టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాల్లో సంక్షేమం అభివృద్ధిపైన దృష్టి పెట్టకుండా కేవలం వైసీపీ నాయకులపై మండల స్థాయి అధికారుల నుంచి తప్పుడు ఫిర్యాదులు చేయించి ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు బనాయించడం దారుణమన్నారు. మాకు నైతిక విలువలు ఉన్నాయి కాబట్టి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నామన్నారు. మీరు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని నీటిసంఘం ఎన్నికలలో ఏకగ్రీవంగా మీ అభ్యర్థులను ఎన్నుకోలేదా.. మీరు చేస్తే సంసారం.. మేము చేస్తే వ్యభిచారం అంటారా మరి ఇక్కడ ఎన్నికల నిబంధనలు ఏమయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేదే మరి మీ ప్రభుత్వాన్ని కూడా రద్దు చేసి రండి అందరం ఒకేసారి ఎన్నికలకు వెళ్దాం ప్రజాతీర్పును గౌరవిద్దామని ప్రశ్నించారు. దళిత ఎంపీడీఓను అడ్డం పెట్టుకుని బురదచల్లే కక్ష సాధింపును మీరు తీర్చుకుంటున్నారన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని అపుడు అధికారం లేదని మీ బిల్లుల కోసం మీ గ్రామ స్థాయినాయకులు వైసీపీ నాయకుల వద్ద క్యూ కట్టి ప్రాధేయ పడలేదా ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ వైసీపీ అని అన్నారు.

# మధ్య తరగతికి పెద్దపీటగా కేంద్ర బడ్జెట్

చిట్వేలి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి 2025 కు గాను లోక్ సభ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి, ఉద్యోగ వర్గానికి మేలు చేసే విధంగా ఉందని భాజపా ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి వెంకట రెడ్డి అన్నారు. శనివారం తాను మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని రకాల పన్ను శ్లాబ్ ల పై పన్ను తగ్గింపు తో పాటు మధ్యతరగతి వర్గాల ఆదాయంపై గరిష్టంగా 12 లక్షల వరకు పన్ను మినహాయింపు లభించిందన్నారు. ఏపీ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు 5936 కోట్లు,విశాఖ స్టీల్ ప్లాంట్ కు 3295 కోట్లు, విశాఖ పోర్టు అభివృద్ధికి 730 కోట్లు, రోడ్లు వంతెల నిర్మాణానికి 240 కోట్లు అత్యధికంగా నిధులు కేటాయించారాన్నారు. క్యాన్సర్ తో పాటు పలు దీర్ఘకాలిక చికిత్స మందులపై ప్రత్యేక రాయితీలు ప్రకటించారన్నారు. ఈ కేటాయింపు మరియు ప్రత్యేక రాయితీలతో రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పడి ఉద్యోగ,పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పురోగతి సాధిస్తుందని వెంకటరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# కేంద్ర ప్రభుత్వం ఏపి ప్రజల ఆశలను అడియాసలు చేసింది

మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం ఏపి ప్రజల ఆశలను అడియాశలు చేసిందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఓ ప్రకటలో తెలిపారు. ఏపికి ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి వంటి విభజన హామీలను పక్కన పెట్లిందన్నారు. విశాఖ రైల్వే జోన్, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్‌ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటి, సెంట్రల్ యూనివర్శిటి, కడప స్టీల్‌ప్లాంటు, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు వంటివి ఊసేలేదున్నారు. గత ఏడాదివైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు రూ.8,622 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,295కోట్లు కేటాయించిందన్నారు. ఇక ప్యాకేజీ ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గత ఏడాది రూ.5,512.50కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లట రూ.5,936కోట్లు కేటాయించిందన్నారు. ఏపికి మరోసారి కేంద్రం మొండిచెయ్యిచూపిందన్నారు.



# ఉద్యోగులకు భారీ ఊరట

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాత వార్త:
కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పన్ను లేని ఆదాయాన్ని పండ్రెండు లక్షల రూపాయల వరకు పెంచడం శుభపరిణామమని అయితే పాత పన్ను విధానం గురించి ఎక్కడా ప్రస్తావించకపోవడం విస్మయానికి గురిచేస్తోందని నూతన బడ్జెట్లో రాష్ట్రానికి తగు కేటాయింపులు చేయకపోవడం కూడా ఖండించతగ్గ విషయమని కొత్త అటల్ టింకరింగ్ ల్యాబ్, అన్ని ప్రభుత్వ హై స్కూల్లకు ఇంటర్నెట్ సౌకర్యం లాంటి పథకాల వలన ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరుగుతుందని ఏపీ సిపిఎఈఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ వెంకట జనార్దన్ రెడ్డి ఒక ప్రకటంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు

✦ రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.

✦ మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.

✦ ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.



# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు

కడప, ఫిబ్రవరి 1 : ప్రభాత వార్త:
అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తోపాటు పలు కార్యక్రమాలను ముగించుకుని శనివారం సాయంత్రం 4.43 గంటలకు కడప విమానాశ్రయం నకు చేరుకొని తిరిగి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి సాయంత్రం 4.54 గంటలకు విమానం లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన వీడ్కోలు లభించింది. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కడప ఇంచార్జ్ ఆర్డీఓ సాయిశ్రీ, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, అధికారులు, తదితరులు ఘన వీడ్కోలు పలికారు.



# 3నుంచి దివ్యాంగ పింఛన్లు పరిశీలన

దువ్వూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:
దువ్వూరు మండలంలో దివ్యాంగులకు సంబంధించి 879పింఛన్లు ఉన్నాయని వాటిని ఈ నెల 3వ తేదీ నుండి ప్రొద్దుటూరు, కడప ఆసుపత్రులలో పరిశీలన చేస్తారని ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. కంటికి సంబంధించిన పింఛన్లు 110 ఉన్నాయని వీరికి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 3,4,5 తేదీలలో వాటికి సంబంధించిన వైద్యులు పరిశీలన చేస్తారన్నారు. అలాగే మానసిక వైకల్య పింఛన్లు 155 ఉన్నాయని వీరికి ఈ నెల 18, 19 వ తేదీలలో కడప రిమ్స్ లోనూ, చెవుడు, మూగకు సంబంధించి 193 పింఛన్లు ఉండగా వీరికి 5,10,11వ తేదీలలో ప్రొద్దుటూరు ఆసుపత్రి లోను, ఎముకలకు సంబంధించి 421ఉండగా 17,18,19,24,25వ తేదీలలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఈ పింఛన్లకు సంబంధించిన వారు సదరం, ఆధార్, రేషన్ కార్డు తీసుకువెళ్లి వైద్యుల వద్ద పరిశీలన చేసుకొని రావాలన్నారు. వీరందరికీ గ్రామ సచివాలయాల ద్వారా నోటీసులు అందజేస్తామని తెలిపారు.

# 96 శాతం పింఛన్లు పంపిణీ

దువ్వూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాలో శనివారం 96శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. ఉదయం పింఛన్లకు సంబంధించిన సర్వర్ సరిగా పనిచేయక పోవడంతో సుమారు రొండు గంటల సేపు పింఛన్ల పంపిణీ నిలిచి పోయింది. అనంతరం సర్వర్ అందుబాటులోకి రావడంతో 7242 మందికి సంబంధించి 6904 మందికి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. మండలంలో 96శాతం మందికి పంపిణీ చేసి జిల్లాలో 10వ స్థానంలో వున్నామన్నారు. ఇంకా 338 పింఛన్లు పంపిణీ చేయవలసి ఉందని వీటిని 3వ తేదీన పంపిణీ చేశామన్నారు.

# సిఎంను కలిసిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు

మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం సంబేపల్లెకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శనివారం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు కలిశారు. ఈ సందర్భంగా సిఎంను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలపై సిఎం దృష్టికి ఆయన తెచ్చారు. ఆయనతో పాటు రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి దొరస్వామినాయుడు పాల్గొన్నారు.



## పాస్‌పోర్టు పోయినది

షేక్ ముబీనా తండ్రి మహబూబ్ బాషా D/no: 7/188 కరీమునిషా కాంప్లెక్స్ పైన, YSR కడప, ఏ.పీ., మా ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిలకలు బావి దగ్గరికి వెళుతుండగా నా పాస్పోర్ట్ నెం: C5230804 పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్‌కు 6309889415 తెలియజేయగలరు.

## డాక్యుమెంట్ పోయినది

లక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తండ్రి లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, డోర్ నెంబర్ 4/92, దీన్నే మీద పల్లి, దీన్నేపాడు గ్రామం లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లాకు చెందిన భూమి డాక్యుమెంట్ పోయినవి డాక్యుమెంట్ నెంబర్ 646 /2001, దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలపండి సహకరించవలసిన నెంబర్ 8179031399

## డాక్యుమెంట్ పోయినది

కడవ నగరం లో చిన్న చౌక్ ఏరియా లో ఎన్జీవో ప్లాటు నెం: 17 స్థలానికి సంబందించిన ఒరిజినల్ సేల్ డీడ్ నెం.6327/2000 మరియు 5717/2000 దస్తావేజులు మునిసిపల్ ఆఫీస్కు పోయే దారిలో పోయినవి. దొరికినచో ఈ క్రింది అడ్రసు వారికి తెలపండి. డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, 42/3471, సింహపురికాలని. మొదటి సందు, కడప ఫోన్:9440754654

**YERRAGUNTLA NAGARA PANCHAYAT**
(Short Tender Notice)

'e' Procurement Tender Notice No. 10/E1/2024-25/E1 and 21/1FC/E1/2023-24 (2nd call) to 22/15FC/E1/2023-24 (2nd call) Dt.31.01.2025
District Mineral Foundation Trust Grant 2024-25, 15th FC Grant (1st & 2nd Installment) 2020-21

| | |
|---|---|
| Est.Cost (4 No.of works) : 115.61 Lakhs | |
| Bid Document Downloading Start Time | : 01.02.2025 @10.00 AM. |
| Bid Document Downloading end date | : 04.02.2025 @ 4.00 PM. |
| Last date/Time of receipt of Tender | : 04.02.2025 @ 5.00 PM. |

Contact: Commissioner, Yerraguntla Nagar Panchayat - 9000103129
Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in
Assistant Engineer, Contact No.82972 32999/9100803060.
Commissioner
Yerraguntla Nagara panchayat.

# కన్నుల పండుగగా మాఘమాస పూజా కార్యక్రమాలు





**గోపవరం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త**

మండలంలోని వల్లేరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాస ప్రారంభ పూజలు శనివారం కన్నుల పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారికి పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకారం నిర్వహించారు. స్వామి అలంకారం చూసిన భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మవారిని చూసేందుకు రెండు కళ్ళు సరి పోవడం లేదు అని, అంత చూడ చక్కగా ఉనారన్నారు. ఇక్కడ స్వామి వారిని చూసిన అంత సేపు మనసులో ఎంత బాధ ఉన్న తగ్గిపోతుందని భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. స్వామి ప్రత్యక్షంగా మానవ రూపంలో ఉన్నట్లు స్వామి వారి మూల విరాట్ కనపడుతూ ఉంటుంది అని తెలియజేశారు. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మాఘమాసం ప్రారంభం తో ప్రతి శనివారం మాఘమాసం పూర్తి అయ్యేంతవరకు స్వామి వారికి పలు రకాల గంగా జలాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఉంటాయి అని తెలిపారు. ఈ అభిషేక కార్యక్రమంలో పాల్గొనటం వలన పూర్వజన్మ పాప కర్మలు, పిత్రు శాప విమోచన, గండ దోషాలు పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులు తొలగిపోతాయని అందులోను లక్ష్మీనరసింహస్వామి శక్తి వంతులు, ఉగ్రరూపం దాల్చి తదుపరి శాంతి మూర్తిగా అవతరించిన స్వామి వారు కనుక అభిషేకంలో పాల్గొన్న చూసిన ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని పలువురు వేద పండితులు తెలిపారు. తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి అదే గ్రామానికి చెందిన రామనబోయిన అయ్యవారయ్య, సతీమణి గంగమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# స్వర్ణ సంబేపల్లి సాధన దిశగా ముందడుగు






**సంబేపల్లి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడంలో భాగంగా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లిలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్ర 2047 మొదటి సూత్రమైన పేదరిక నిర్మూలనలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా పేదలను ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి భరోసా కల్పిస్తూ ఆదుకుంటున్నారు. 2047 నాటికి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి మరియు రాష్ట్రాన్ని సుసంపన్నంగా, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు పది సూత్రాలతో మహోత్తరమైన ఒక ప్రణాళికను మన ముఖ్యమంత్రివర్యులు ఈ రాష్ట్రానికి అందించారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన పది సూత్రాల ప్రణాళికను ఆధారంగా చేసుకుని ప్రతి సంవత్సరం 15 వృద్ధి మరియు అంతకు మించి లక్ష్యంగా పెట్టుకుని స్వర్ణ అన్నమయ్య జిల్లాను సాధించడానికి సీఎం మార్గదర్శకంలో ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తాం. సంబేపల్లి గ్రామంలో ఆరవ సూత్రమైన గ్లోబల్ లాజిస్టిక్స్‌లో భాగంగా ఈ గ్రామంలో సంతృప్త స్థాయిలో ప్రతి ఇంటికి సిసి రోడ్లు, డ్రైన్ల ఏర్పాటుకు రూ 1.64 కోట్ల అంచనాతో పనులు చేపట్టేందుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించినందుకు కృతజ్ఞతలు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం సహకారంతో ఇప్పటికే ఈ గ్రామంలో రూ.1.40 కోట్లతో సీసీ రోడ్లు పూర్తి చేసుకోవడం జరిగింది. మొత్తంగా ఈ గ్రామ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సమాజంలో ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువ స్థాయిలో ఉన్న వారిని దత్తత తీసుకోవాలన్న తమరి సూచనను స్ఫూర్తిగా తీసుకొని సంబేపల్లి గ్రామంలో నాలుగు కుటుంబాలకు అర్చన విద్యాసంస్థలవారు విద్యుత్చ్ఛక్తి ఉత్పత్తి కొరకు సోలార్ ప్యానల్స్ అందజేశారు. సామాజిక బాధ్యత కింద గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తూ ఈ ఆటో రిక్షాలను తమరి చేతుల మీదుగా అందుకొని స్వర్ణ సంబేపల్లిని సాధించడానికి ముందు అడుగు వేసాం. గ్రామసభలో ప్రజలందరూ చర్చించుకుని 10 సూత్రాల ద్వారా ఏ విధంగా స్వర్ణ సంబేపల్లి సాధించాలని చర్చించుకుని ఆ దిశగా ముందడుగు వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టి కూటమి అధికారంలోకి వచ్చింది

**పులివెందుల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

ప్రజలను మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ గెలుపు తథ్యమని, కష్టాలలో ఉన్న ప్రజలకు అండగా ఉంటామని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని రాజ్యసభ సభ్యుడు, మాజీ టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సంపద సృష్టిస్తామని మోసపూరిత హామీలను ఇచ్చి కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇప్పుడిప్పుడే ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల పక్షాన వైసీపీ పోరాటాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఛార్జీలపై రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందని, ఈనెల 5వ తేదీన విద్యార్థుల ఫీజుకు సంబంధించి ధర్నాలు చేసేందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. గతంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమం చేపట్టి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అన్ని బాదుడు కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గిరిజన గ్రామాలలో దాదాపు 2000 దేవాలయాలను నిర్మించామని, సామాన్యులకు శీఘ్ర దర్శనాన్ని కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, రాగిమాను పల్లి సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**వైయస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ :** గత నెలలో అనారోగ్యంతో మృతి చెందిన వైయస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. శనివారం పట్టణంలోని వైయస్ అభిషేక్ నివాసానికి వెళ్లి ఆయన తండ్రి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, తాత ప్రకాష్ రెడ్డిలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ అభిషేక్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని వైయస్ జగన్, అవినాష్ రెడ్డిల విజయానికి ఎంతో తోడ్పడ్డారన్నారు.

# ముగిసిన అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు





**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 01 ప్రభాత వార్త :**

బద్వేల్ పట్టణంలో గత మూడు రోజులపాటు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గతంలో ఎన్నడూ లేని విధంగా బద్వేల్ ప్రాంత ఆర్యవైశ్యులను ఆకట్టుకునే విధంగా నిలిచారు, వాసవి మాత అమ్మవారిని బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతంలోని అనేకమంది తరలివచ్చి వాసవి మాత అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు, శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం సెక్రటరీ, జ్యోతి దాల్మిల్ పార్ట్నర్ కొలిశెట్టి నాగరాజా సుధారాణి ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిదిలో వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను వారికి అందజేశారు, అనంతరం కె.వి సుబ్బారావు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు, ఆదరణ కోల్పోయిన అనాధ పిల్లలకు గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వారికి అవసరమైన సందర్భాలలో అనేక రకాలుగా చేయూతనిస్తూ తన మానవత్వాన్ని చాటుకున్న నాగరాజా కు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని రాబోవు రోజుల్లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో వారు చేపట్టాలని వారు నాగరాజా కుటుంబ సభ్యులు చేసిన సేవలను వారు ఆకాంక్షించారు, నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ తమ ఆశ్రమంలో అనేకమంది నిరాశ్రయులు ఉన్నారని గతంలో కొలిశెట్టి నాగరాజా కుటుంబ సభ్యులు ఆశ్రమానికి అవసరమైన మంచాలు, పరుపులు, మరియు వివిధ రకాల అవసరమైన ఆశ్రమానికి సామాగ్రి వితరణతో పాటు వారి సహాయ సహకారాలు ఆశ్రమానికి ఎప్పుడు అందిస్తూ సేవలు అందిస్తున్న నాగరాజాకు వాళ్ల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు ఆశ్రమానికి ఎల్లప్పుడూ ఉండాలని వారి ఆకాంక్షించారు, అలాగే శనివారం సాయంత్రం సిద్ధవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆభయ ఆంజనేయ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కొలిశెట్టి నాగరాజా సతీమణి సుధారాణి లకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను కమిటీ సభ్యులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఏసిబికి పట్టుబడ్డ మండల ఖాఖీలు రిమాండ్‌కు

**రామసముద్రం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

రామసముద్రంలో లారీ ఓనర్ వద్ద లంచం తీసుకుంటూ గురువారం రాత్రి ఏసిబికి పట్టుబడ్డ ఖాకీలను రిమాండ్‌కు తరలించినట్లు కడప ఏసిబి ఏఎస్పి విజయకుమారి తెలిపారు. మండలంలోని ఏటవాకిలి వద్ద జనవరి 22న లారీ ఢీ కొని ఇద్దరు మృతి చెందిన కేసులో లారీని విడిపించడానికి ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సిఐ రమేష్‌లు మనోజ్‌వద్ద రూ.70వేలు డిమాండ్ చేశారు. బాధితుడు ఏసిబిని ఆశ్రయించగా ఏసిబి అధికారులు ఎస్ఐ, సిఐలను అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు.

# చదువులో కష్టపడితే శిఖరాన్ని అధిరోహించవచ్చు



**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో మొదటిబ్రాంచ్‌లో శనివారం ప్రైమరీ విద్యార్థులకు సి-బ్యాచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి, ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైమైరీ విద్యార్థులు ఇప్పటినుంచే సి బ్యాచ్ అంటేఏమిటి, వాటిలో వచ్చే సబ్జెక్టులు వాటిపై పట్టు సాధించి అవగాహన కలిగినపుడు ఉన్నత శిఖరాలను సునాయసంగా వెళ్ళవచ్చన్నారు. డీన్ నూర్‌అహ్మద్ మాట్లాడుతూ సి-బ్యాచ్‌లో చేరిన విద్యార్థులకు అందులో వచ్చే సబ్జెక్టుల్లో అవగాహన పెంచుకొని రాబోయే కాలంలో జేఈఈ మెయిన్స్, జేఈఏ, నీట్, ఇంజనీరింగ్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి సులభతరంగా ఉంటుందన్నారు. డీన్ గోపినాథ్ మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రైమరీనుంచి హైస్కూల్‌కు వెలుతున్నవిద్యార్థులకు ఓఎంఆర్ సీట్లలో బబ్లింగ్ విధానాన్ని నేర్పిస్తున్నట్లు తెలిపారు. సి బ్యాచ్‌కు ఎంపికైన విద్యార్థులకు ప్రసంశాపత్రాలు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు డీన్‌లు, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు అనూరాధ, ఉపాధ్యాయులు మంజుల, నాగాంభిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా గొడుగు గ్రామోత్సవం



**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా గోపవరం మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన అత్యంత పురాతన దేవాలయమైన శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి వారి విగ్రహం గొడుగుతో పురవీధుల్లో గొడుగు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తన్మయత్వంతో ఉత్సవాన్ని తిలకించారు. గ్రామోత్సవంలో భాగంగా పలువురు భక్తులందరూ మంచినీళ్ల వారు పోసి స్వామివారికి టెంకాయ సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. మొట్టమొదటిసారిగా బద్వేల్ పట్టణంలో మల్లం కొండేశ్వర స్వామి గ్రామోస్థవంలో రావడం పట్ల విశేష సంఖ్యలో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే స్వామివారి మెరవణి వెంబడి చేపట్టినపలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి .స్వామి వారి గ్రామోత్సవంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు స్వామివారి భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు



## 7న కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రానికి

# భక్తులు చేరుకోవాలి

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 1ప్రభాతవార్త:**

కడప జిల్లా కాశినాయన మండలం కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రం లోని కొన్ని భవనాలను ఈ మధ్యకాలంలో మూడుసార్లుగా అటవీ శాఖ అధికారులు కూల్చడం జరిగింది. జ్యోతి క్షేత్రం పరిశీలన భాగంగా బ్రహ్మంగారిమఠం తోట్లపల్లి శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు, విరజానంద స్వాములవారు , ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో పాటు స్థానికులు కూడా పాల్గొన్నారు. విరజానంద స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ఎన్నో దేవాలయాలను ప్రాణ ప్రతిష్ట చేసి వేలాది మందికి నిత్యం అన్నదానాన్ని అందించే విధంగా ఏర్పాట్లు చేసిన కాశిరెడ్డి నాయన క్షేత్రం ఈ విధంగా శిథిలా వస్త స్థితికి చేరుకునే విధంగా రావడం దురదృష్టకరం కాశి రెడ్డి నాయన మండలంలోని ప్రజలంతా ముక్తకంఠంతో ఏకమై ఈ జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందని వివరించారు. మండలంలోని అన్ని పంచాయతీల నుండి అన్ని గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి కాశిరెడ్డి నాయన భక్తులు అందరూ ఈనెల 7 న శుక్రవారం ఉదయం 10 గంటలకు కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రానికి చేరుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు.

# పంచముఖ విష్ణుగణపతి స్వామి ప్రతిష్ట

**(అన్నమయ్య ప్రతినిధి, ప్రభాతవార్త)**



మండలంలోని యం.జిపురం పంచాయతిలో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ విష్ణుగణపతి స్వామి దేవస్థానంలో మూడు రోజులు పాటు వేడుకగా జరగనున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలల్లో భాగంగా మొదటి రోజు శనివారం గణపతి పూజ సృస్తి పుణ్యవాహచనం, రక్షబంధన ధారణ పంచగవ్య ప్రాశన, కలశస్థాపన సర్వదేవతాపూజలు, అగ్ని ప్రతిస్థాపన విలాది వాసం! ప్రధానహోమములు, సర్వదేవతా హోమములు, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి, మంగళ హారతి, తీర్థ ప్రసాద విని యోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంను వేద పండితులు భానుమూర్తి శర్మ నేతృత్వంలో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# స్వామివారికి యాగశాల వైదిక కార్యక్రమాలు



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 1 ప్రభాత వార్త :**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో శనివారం రాజగోపుర మహోత్సవాలలో భాగంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి అనంతరం యాగశాల వైదిక కార్యక్రమాలు, విశ్వకసేన ఆరాధన, దీపారాధన, సుదర్శన ఆరాధన, భగవత ఆరాధన, చతుష్టార్చన కార్యక్రమాలు ఆగమ అడ్వైజర్ శ్రీనివాస్ చార్యులు, కృష్ణ ప్రసాద్ భట్టార్, కృష్ణరాజు, రమేష్, ధనుష్ లు నిర్వహించారు. అనంతరం యాగశాలలో హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది నగేష్, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

# మంత్రముగ్ధులను చేసిన భువన ఉత్సవం



**పీలేరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

భువన ఉత్సవం అతిథులను, ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. శనివారం పీలేరు చిత్తూరు మార్గంలోని శ్రీ భువన విద్యాలయంలో ఆ సంస్థ నిర్వహించిన 15వ వార్షికోత్సవ కార్యక్రమానికి పీలేరు మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదికపై గుంటూరు రుబిక్స్ అకాడమీ సిఇఓ రమ్య విద్యార్థులు చేత చేయించిన అబాకస్ లెక్కలు, వేదిక్ మ్యాథ్స్ ప్రశ్నలు, వాటి జవాబులు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికిలోను చేశాయి. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓలు బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థ అభివృద్ధికి కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి చేస్తున్న కృషిని అభినందించారు. ముందుగా చిన్మయ మిషన్ స్వామీజీ కృష్ణా నంద సరస్వతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం

**కడప, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.22 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, ఇంఛార్జి కడప ఆర్డీఓ సాయిశ్రీ, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఎన్. రాఘవరెడ్డి, ఆసం రఘురామి రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి అన్నమయ్య లోని సంబేపల్లి కి మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల మండలం కొండు గారిపల్లె ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను శనివారం పోరుమామిళ్ల మండలం జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనము పౌష్టికాహారాన్ని పిల్లలకు నాణ్యమైన రీతిలో అందించాలన్నారు. పిల్లల నైపుణ్యాన్ని అడిగి తెలుసుకోవడం కూడా జరిగింది. అదేవిధంగా అంగన్వాడి కేంద్రానికి జడ్పీ గ్రాట్ కింద కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని అక్కడున్న కూలీలకు తెలియజేశారు.










# ఎంఈఓను ఘనంగా సన్మానించిన పీలేరు మానవత సంస్థ

**పీలేరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరు నుంచి ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్న పీలేరు మండల ఎంఈఓ వై. లోకేశ్వర రెడ్డిని పీలేరు మానవత సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక ఎం.ఆర్.సి కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మానవత ప్రతినిధులు మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధిలో పీలేరు మండలాన్ని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని ఎంఈఓ చేస్తున్న కృషిని వారు కొనియాడారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనను సన్మానించడం పట్ల మానవతా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ తమ పూర్వ ఉపాధ్యాయులైన షేక్ ఇమామ్ సాహెబ్ ను గుర్తుకు చేసుకుంటూ ఆయన పేరు మీద మానవత సంస్థకు రూ.10 వేలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ వంగి మల్ల రామ చంద్ర, అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం, కొ చైర్మన్ రాచ పల్లి కృష్ణమూర్తి, పోన్నశెట్టి రమేష్, రహత్ భాష, సుధాకర బాబు, రాయ ఆనంద, పోస్ట్మేన్ జివి రమణ, మానవత సభ్యులు, సీఆర్పీలు జలకనూరి మురళీధర్ రాజు, రెడ్డప్ప, సిద్దప్ప, జయపాలరెడ్డి, కృపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

